# సత్యపథము

# SATYAPATHAMU

**మచ్చిత్త మద్గత ప్రాణా:**

**బోధయంతి పరస్పరం**

- **భగవద్గీత**

-


| | | |
|---|---|---|
| అధ్యాత్మిక | పూజ్య బాబూజీ జన్మదిన సంచిక | సంపుటి 25 |
| త్రైమాసిక పత్రిక | 2020 | సంచిక 2 |

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయము | శ్రీ వి.రామం | 3 |
| సతతస్మరణ | పూజ్య బాబూజీ మహారాజ్ | 5 |
| చైతన్యాన్వేషణ | శ్రీ కే.సి.నారాయణ | 7 |
| Craving of the Soul | Pujya Babuji Maharaj | 20 |
| On Repentance and Pardon | Sri K.C.Narayana | 26 |
| Ten Commandments Self-Evaluation | Brigd A.G.Krishnaiah | 44 |



**సంపాదకవర్గము**

డా.కె.మాధవ

శ్రీ విద్యాధర్ జోషి

శ్రీ జి.కొండారెడ్డి



**పత్రిక చిరునామా**

శ్రీరామచంద్ర చైతన్య స్రవంతి

లక్ష్మీప్లాజా, 5వ అంతస్తు

షెనాయ్ నర్సింగ్ హోమ్ ప్రక్కన,

ఎంట్రెమ్మెంట్ రోడ్, ఈస్ట్ మారేడ్ పల్లి,

సికింద్రాబాద్ – 500 026

Published by:

**SRI RAMCHANDRA PUBLISHERS**

LAXMI PLAZA, 4TH Floor, Besides Shenoy Nursing Home,

Entrenchment Road, East Marredpally,

SECUNDERABAD-500 026.

# సంపాదకీయము

పూజ్య గురుదేవులు బాబూజీ మహారాజ్ వారి 121వ జన్మదినోత్సవం జరుపుకొను సమయము ఆసన్నమైంది. ప్రస్తుత పరిస్థితుల్లో అందరము కలిసి జరుపుకొను అవకాశము లేదు.

పూజ్య బాబూజీ మహారాజ్ వారు తమ 'సంధ్యసత్వము" (Reality at Dawn) అను పుస్తకములో "నా భవిష్యదృష్టి" అను అధ్యాయమునందు రాబోవు కాలములో ప్రపంచములో జరుగబోయే సంఘటనల గురించి ముచ్చటించిరి. దానిలో మన దేశ పరిస్థితి కూడా ఆశాజనకంగా లేదు అన్నారు. ప్రజలలో క్రమశిక్షణా రాహిత్యం, స్వార్థం పెచ్చుమీరి భౌతిక వాదంతో కూడిన పాశ్చాత్యనాగరికతవైపు ఆకర్షితులై, క్రమముగా ఆ వైపు మరలుతూ అదే పురోగతిగా భావించెదరని, ఇది అంతమగు సమయము ఆసన్నమగునని తెలియజేసినారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో ఆ సమయము ఎంతో దూరము లేదని మనము భావించవచ్చును.

విజ్ఞానశాస్త్రము మానవుని పురోభివృద్ధికి వినియోగించక, మానవ వినాశనమునకు వినియోగించు స్థితికి దిగజారింది. పంచభూతాలతో కూడిన ఈ సృష్టిని భౌతికమైన సుఖసంతోషములకు మితిమీరి వుపయోగించుటవలన, సమతుల్యం లోపించి తనను తాను సరిచేసుకొను ప్రయత్నంలో మానవునిపై తిరుగుబాటు చేసుకున్నట్లు వున్నది. మానవుడు అంతరించి పోయిన ప్రకృతి మనగలదు. కానీ వృక్ష సంపద,

పశుపక్షాదులు, అనేక రకముల జీవజాతులు, నదులు మరియు సముద్రంలోని జీవరాశి అంతరించిన మానవజాతి మనజాలదని వార్తాపత్రికలో చదివాను. మానవుడు తన స్వార్థమునకు ప్రకృతిలోని సంపదను విచక్షణా రహితముగా వినియోగించుటవలన అందులో కొన్ని అంతరించి పోవుచున్నవి. అందువలన గతితప్పి ప్రపంచం అంతా అతలాకుతలం అవుతున్నది. ప్రజలందరూ భయాందోళనలతో తమను తాము రక్షించుకొను ప్రయత్నములు చేయుచున్నారు.

ఆధ్యాత్మిక పునాదిలేకుండా ఏ దేశము మనజాలదని, అనేక ఉత్పాతములు సంభవించి ప్రపంచ జనాభాలో చాలా భాగము తగ్గి, ఆధ్యాత్మికతతో కూడిన ఒక నూతన నాగరికత సమాజం భారతావనినుండి ఉద్భవించి, క్రమముగా ప్రపంచ నాగరికతగా వృద్ధి చెందునని పూజ్య బాబూజీ మహారాజ్ తెలియజేసినారు.

మన జన్మ జన్మల సుకృతము వలన పూజ్య బాబూజీ మహారాజ్ పాదముల చెంతకు చేరి ఆయన దివ్యకృప మరియు సహాయము (ప్రాణాహుతి)తో సరియైన ఆధ్యాత్మిక బాటలో పయనించుచున్నాము. ఈ విపత్కర పరిస్థితిలో గురుదేవులను అను నిత్యం స్మరించుచూ, ప్రపంచం ఈ క్లిష్ట పరిస్థితులనుండి త్వరలో బయటపడవలెనని ప్రార్థించెదము.

**- వి.రామం**

# సతతస్మరణ

**- పూజ్య శ్రీ రామచంద్రజీ మహారాజ్**

కేవలము దైవపరమైన జ్ఞానమే పెక్కు మానసిక దుర్గుణములను మాన్పి, మనదారియందలి కష్టములను తొలగించును. మనమావిధముగా మన ప్రాపంచిక కార్యకలాపములందు దినములో చాలా భాగమువరకు భగవత్పరమైన జ్ఞాపకమును కలిగియుండ వలెను. మనదైహిక, మానసిక కార్యకలాపములన్నింటిలోను భగవద్భావముతో సాన్నిహిత్యము కలిగియుందుము. ప్రతిక్షణమును ఆ పరమశక్తితో సంబంధము కలిగియున్నట్లు అనుభూతి చెందుచు ఎడతెగని అలోచనాస్రవంతి అన్ని పనులందును కలిగియుండవలెను. మనము ఏ పనిచేయుచున్నను దైవసృష్టియగు ఒక ప్రాణికి సేవ చేయుచున్నాము గాని మన స్వార్థమునకు కాదని తలచినచో పైకి మనము ఎప్పటివలెనే మన పని చేయుచున్నను సేవాపథమునందే నడచుచున్న వారమగుదుము. జ్ఞాపకము తెచ్చుకొను ప్రతి విషయమును పరతత్వము యొక్క జ్ఞాపకముతో మిళితముగావలెను. ఈ స్మరణ ప్రతియణువునందును ప్రతిరోమమునందును స్పందింపవలెను. దీనినే ఆత్మ నిరసనము

అనవచ్చును.  ఇట్టి స్థితి మానవుడు తనలో అలవరచుకొనినచో అతడు నఖశిఖపర్యంతము ప్రార్థనారూపమేయని అర్థము చేసికొనవలెనని నా యభిప్రాయము.  అట్టి వాని ప్రతి ఊహయు భగవంతునికిష్టమగు ఊహయే.  దైవేచ్ఛకు వ్యతిరిక్తమగు దానిని అతడెప్పుడును భావింపడు. అతని మనస్సు ప్రభువు నిచ్ఛకనుగుణమగు దానినేకోరును.

* * *

**వాస్తవానికి మనమందరం గురువర్యుల వాకిలి వద్ద చేత భిక్షాటన పాత్రను కలిగి ఉన్న భిక్షకుల వంటి వారము.  గురువర్యులు దానిని సత్వరమే నింపుతారు.  కాని ఆ పాత్ర యిదివరకే ఆధ్యాత్మికతచే కాకుండ యితర విషయాలచే నింపబడి ఉంటే ఆయననుండి దేనినీ పొందడమనే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఎందువలనంటే దానిలోకి పోసినది ఏదైనా సరే వెంటనే బయటకు పొరలిపోతుంది. అందువలన గురువర్యుల కృపచే నింపబడడానికి వీలుగా యివన్నీ లేకుండ మనల్ని ఖాళీగా ఉంచుకోవడమే మన కర్తవ్యం.**

**- పూజ్య బాబూజీ మహారాజ్**

# చైతన్యాన్వేషణ

**- శ్రీ కే.సి.నారాయణ**

1. మన ప్రియతమ గురుదేవులు షాజహాన్ పూర్ వాస్తవ్యులైన పూజ్య శ్రీరామచంద్రజీ మహారాజ్ జన్మదినోత్సవములో మనమందరము పాల్గొని మన సాధనా విధానమును గూర్చి అర్థము చేసుకొనిన భావములను పంచుకొనుచున్నాము.

2. మానవ శరీరములోని వివిధమైన ఆధ్యాత్మిక కేంద్రములు, ఉపకేంద్రములను గుర్తించిన నేతి నేతి (Towards Infinity) అను గ్రంథము వారి ఆధ్యాత్మిక రచనలలో ముఖ్యమైనది. ఆధ్యాత్మిక యాత్రలో సాధకుడు పయనించు 13 ఆధ్యాత్మిక కేంద్రములను ఈ పుస్తకములో వివరించిరి. శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము (Efficacy of Sriramchandra's Rajayoga) అను పుస్తకములో హృదయప్రాంతము, మనోప్రాంతము, కేంద్ర ప్రాంతముల గురించి ఉదహరించిరి. శ్రీ రామచంద్ర చైతన్య స్రవంతి వీటికిగల పరస్పర సంబంధమును తెలియజేయుటకు ప్రయత్నించినది. వీటిని గురించి ప్రస్తావించేముందు అటువంటి అధ్యయనము యొక్క అవసరమును గుర్తించవలెను.

3. ఆధ్యాత్మిక అన్వేషణ అవసరమును అనేకమంది గ్రహించినప్పటికి ప్రస్తుత కాలములో భౌతిక వాదమునకు దిగజారుట ప్రస్ఫుటముగా గోచరించుచున్నది. భౌతిక వాదమునకు దిగజారుట యనగా సర్వసామాన్యముగా మానవుడు తనను తాను తన భౌతిక శరీరముగనే పరిగణించుట, ఆలోచన మెదడునుండి వచ్చునని, మానసిక ఉద్రేకములను ఔషధములతో సమాధానపరచవచ్చునని, మానసిక లక్షణములు జన్యుపరముగా నిర్ధారించవచ్చునని మొదలైనవి. ఈ కోణమునుండి చూసిన జన్యుపరమైన విజయాలు తీవ్రమైన భౌతిక దిగజారుతనమునకు దారితీసి ఆధ్యాత్మిక ఆకాంక్ష కూడా జన్యుపరముగా నిర్ధారించవచ్చునని, త్వరలో సమాధికి సంబంధించిన జన్యువు కూడా కనుగొనబడినదని మనము వార్తాపత్రికలలో చదువవచ్చును.

4. చైతన్యము ఈ భౌతికశరీరమునకే పరిమితము కాక స్వతంత్రముగా కూడా మనగలదను ఉద్దేశ్యము తరచుగా వివాదాస్పదమగుచున్నది. మతమునకు గల స్వేచ్ఛతో దీనిని భరించవచ్చును కానీ విజ్ఞానశాస్త్రముయొక్క అన్ని శాఖలు వ్యతిరేక గమనములో పయనించుచూ మన ఆత్మను విశదీకరించుచున్నవి. వాస్తవమునకు కొంతమంది భౌతిక శాస్త్రవేత్తలు భౌతిక శాస్త్రమును ఆధ్యాత్మికముగా వ్యక్తపరచి పుస్తకములు ముద్రించినారు. అవి

విరివిగా అమ్ముడుపోయినవి. వాస్తవమేమనగా శాస్త్రీయ పరిశోధనలోను, పారిశ్రామిక మరియు ఆర్థిక అభివృద్ధిలోను ఖచ్చితమైన శాస్త్రీయ ఆధారాలపై ఆధారపడి అధికారులు తమ నిర్ణయములను తీసుకొనెదరు. జన్యుశాస్త్రము (Genetic Engineering), కృత్రిమ వాస్తవికత (Virtual Reality), సూక్ష్మ సాంకేతిక పరిజ్ఞానము (Nano Technology), కృత్రిమ మేధస్సుల ఆవిష్కరణతో మానవజాతి ముఖ్యమైన పరిణామము చెందు దశలో నున్నది. అది చాలా వేగముగా జరుగుచున్నది మరియు ఇది భౌతికమైన దృక్పధములో నిర్దేశించిన, అది సమూలమైన నాశనమునకు దారితీయును. జన్యుపరమైన మార్పులు టీకాలు వేయునంత సులువుగా పెద్దఎత్తులో జరుగును.

5. ఆధ్యాత్మిక పరిధిలలోనికి ప్రవేశమునకు జన్యుపరమైన వైద్యమువలన విఘాతము కలుగునా అని పరిశోధన చేసిన ప్రసిద్ధ శాస్త్రవేత్త యింతవరకూ ఎవరూ లేరు. వింతగా తోచినప్పటికీ మనము ఆధ్యాత్మికత అనే క్రిమివలన ప్రభావితము కాకుండా వుండుటకు ఒక టీకాను కనుగొనుపనిలో ఎవరైనా నిమగ్నమై వున్నారేమో అని నాకు అనిపిస్తుంది. ప్రకృతిలో కలిసిపొమ్మని లేదా సాంకేతిక పరిజ్ఞానమును విడిచిపెట్టమని మనము వాదించుట లేదు. ఆధ్యాత్మికత మరియు శాస్త్రము రెండూ సంపూర్ణముగా

కలిసిపోవాలని, చైతన్యము సూక్ష్మ శరీరములను విస్మరించుటకు బదులుగా వాటిని పరిశోధించు శాస్త్రము మనకు కావలెను. ఔషధములయొక్క మరియు సాంకేతికత యొక్క శక్తి మరియు వాటి ఆధ్యాత్మికపరమైన ఫలితములను పరీక్షించి యింతవరకూ పొందుపరచక పోవుటవలన ఏదైనా జరగవచ్చును.

6. విఘాతము కలుగు సందర్భము లేకపోయినా, ప్రస్తుత కాలములో మితిమీరుచున్న భౌతిక వాదముయొక్క బలమైన తాకిడికి సరితూగునది రాకున్న జడప్రపంచమునకు దారితీసి, శుద్ధమైన ఆధ్యాత్మికత అడుగంటిపోవును. ఎలుకలపై పనిచేయుదానినే నిర్ధారించి, గణాంకములు చేసి, శాస్త్రీయముగా భావించు రోజులివి. ఈ విధమైన పైఖరి మిడిమిడి ఆధ్యాత్మిక అనుభూతులనే కాని దాని సారమును పట్టుకొనలేదు.

7. భౌగోళిక ఆలోచనా విధానము మరియు అనుభూతులు (Global Thinking and Feeling) మానవచైతన్యస్థితుల ద్వారానే అర్థము చేసుకొనవలెను. దీనికి శాస్త్రీయమైన అధ్యయనము కావలెను. శ్రీరామచంద్ర చైతన్యములో చైతన్య స్థితులయొక్క వివిధ దశలను అన్వేషించు ప్రయత్నము జరిగినది. శ్రీ రామచంద్ర రాజయోగ సాధనలోని సాధకుల ధ్యానముయొక్క దినచర్య (Diary)

ప్రతులు, ఇతర నివేదికలు మరియు 150 మంది సాధకులతో జరిగిన సంభాషణలను ఆధారము చేసుకొని, ఆధ్యాత్మిక అవగాహన పరిధులను మీముందుంచుటకు నేను ప్రయత్నించితిని. ఆధ్యాత్మిక జీవులు, భౌతిక శరీరస్థితులు, సూక్ష్మ శరీరములు, చైతన్యస్థితులను అధిగమించిన వాస్తవికతలకు సంబంధించిన అవ్యవస్థీకృతమైన (unstructure) అధ్యయనమైనను, సాధకులకు ఉపయుక్తమైన సమాచారమును అందించినది.

8. ఇంకనూ శ్రీ రామచంద్ర చైతన్య స్రవంతి యొక్క ఆవిర్భావమునుండి, తమపై తాము ఏవిధమైన సాధనా చేయని ప్రారంభదశలోని వారిని సమూహముగా తీసుకొని ధ్యానముద్వారా ప్రాణాహుతి సహకారముతో చైతన్యముయొక్క వివిధ దశలను ఒక్కొక్క మెట్టుద్వారా వారికి అనుభూతి కలుగజేయడమైనది. ఈ అధ్యయనము ఒకేసాధకుడు తన స్వానుభవమును పంచుకొనుటద్వారా కాకుండా ధ్యానమును ఆధారముచేసుకొని అనేకమంది సాధకుల సామూహికమైన జ్ఞానమును, ప్రశిక్షకునినుండి తీసుకొనిన వ్యక్తిగత సిట్టింగులు, సత్సంగములు మరియు గురువుగారి జన్మదినోత్సవములోని సత్సంగముల అనుభూతులను ఆధారము చేసుకొని ఈ అధ్యయనము చేయబడినదని దయచేసి గమనించవలెను.

9. చైతన్యముయొక్క వివిధ స్థితులలోని ముఖ్యమైన సూత్రములను అందించుటకు చేసిన ప్రయత్నమే ఈ అధ్యయనము. ఏ వ్యక్తియొక్క చైతన్యమైనను ఐదు కోశములలో ఎదోఒక దానికి సంబంధించి యుండును. ఎంత సరిపడని పోలికైనను, బాహ్యముగానున్న నిశీధిలో అనేక వస్తువులు తిరుగాడువిధముగా మన అంతరంగములోని నిశీధిలో చైతన్యము తిరుగాడుచుండును. క్రమము తప్పకుండా పలుమారులు ప్రాణాహుతిని పొందుట మనము ఒక పట్టణముయొక్క పరిధిని యేవిధముగా గుర్తించినాము అను పద్ధతికి పోల్చవచ్చును. ఇతరులనుండి తెలుసుకొను సమాచారము వలన మొట్టమొదలుగా కొన్ని ప్రదేశముల గూర్చి మరియు ఒక ప్రదేశమునుండి మరియొక ప్రదేశమునకు పోవు దారిని తెలుసుకొనెదము. మనము ప్రయాణము మొదలిడి అనేక పర్యాయములు తిరిగిన తరువాత మనము తెలుసుకొన్న సమాచారము అమూల్యమై మనలో ఒదిగిపోవును. కొంతకాలము తరువాత గ్రహణశక్తి పెరిగి ఆ ప్రదేశము పూర్తిగా అవగాహనలోనికి వచ్చును. అటుపిదప ఆ వీధిగుండా వెళ్ళునప్పుడు ఆ ప్రదేశములో వెలసిన కొత్త దుకాణములు లేదా పునరుద్ధరించిన వాటిని సులువుగా గుర్తు పట్టగలము.

10. అదేవిధముగా చైతన్యమును విభాగము చేయుట అనగా పద్ధతి ప్రకారము మన చైతన్యము యొక్క వివిధ స్థాయిలు మరియు స్థితులను పరిశోధించి నిర్ధారించుట. ఇవి మొట్టమొదటిలో మారిన స్థితులుగా కనిపించవచ్చును. కానీ ప్రాణాహుతి సహిత ధ్యానము వలన మనకు సర్వసాధారణమైనవిగా మారిపోవును. చైతన్యస్థితులను మనము పూర్తిగా అర్థము చేసుకొని వర్గీకరించినామని కాకుండా ఈ స్థితులు చైతన్యముయొక్క అంత:చైతన్యము మరియు ఎరుకలేని స్థితులలో ఎల్లప్పుడూ మనతో ఉన్నాయని అవి మనకు యెల్లప్పుడూ తెలుసున్నవే అని గుర్తించెదము. ఈ విధమైన వర్గీకరణ నిర్మలీకరణ విధానములో ఎరుకలేని చైతన్యమును ఎరుకలోనికి తెచ్చుటకు సహాయపడును.

11. ఈ చైతన్య స్థితులు మనలోని కోశములకు సంబంధించినవని మనకు తెలిసినప్పటికి మనము వర్గీకరించినప్పుడు వాస్తవములతో కూడిన మరియు శాస్త్రీయమైన పద్ధతి మనకు అవసరము. ఇతరమైన శాస్త్రీయ పద్ధతులలో శాస్త్రజ్ఞులు మరియు అతను శోధించవలసిన విషయము వేరుగా నుండును. కానీ చైతన్య స్థితుల అధ్యయనములో ఆ రెండూ ఒకటే అయియుండును. ఆధ్యాత్మిక రంగములో సాధకుడే శాస్త్రజ్ఞుడు. అతని శరీరములు (స్థూల, సూక్ష్మ, కారణ) ప్రయోగశాల. అంతరంగము మరియు క్లిష్టమైన

మానసిక సామర్ధ్యముల కలయిక వలన ఆధ్యాత్మికతకు సంబంధించిన చైతన్యము గురించి తెలుసుకొనుట ఎల్లప్పుడు స్వీయ జ్ఞానమే. మన చైతన్య అన్వేషణలో వాటి స్థితులను సూచించుటకు తగిన పదములు దొరుకుట కష్టము. ఎందువలననగా మనము నివశించు ప్రపంచములో పదముల ప్రాముఖ్యత ఎక్కువగా కలదు. “భాషా పరిజ్ఞానము గతి తప్పినదని అందువలన ఉన్నతమైన ఆధ్యాత్మిక జ్ఞానమును వ్యక్తపరచుటకు కొత్తరకమైన పదజాలము అవసరము” అని డా. వరదాచారి గారు అంటుండెడివారు. (Ref.Vol.1 page 163, Complete works of Dr.KCV)

12. మానవ శాస్త్రములోని ప్రయోగము ఆధారము చేసుకొని ఒక గిరిజన తెగలో చదరము అనేపదము లేదు. దీనినిబట్టి ప్రకృతిలో చదరము ముఖ్యమైన ఆకారము కాదని తెలుసుకొనవచ్చును. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమనగా చదరపు ఆకారములోని కిటికీ యొక్క వీడియోని వారికి చూపించినప్పుడు వారు దాని అవగతము చేసుకొనలేక పోయిరి. కదులుతున్న సరళరేఖలుగా మాత్రమే గుర్తించినారు. చదరము అను భావన లేకపోవుటవలన వారు దాని ఆకృతిని గ్రహించలేకపోయిరి. ఏదానికైనా ఒక పేరు లేదా పదము యివ్వకపోతే మనము దానిని నిక్కచ్చిగా వ్యక్తీకరించలేమనునది సర్వసాధారణమైన విషయము. నామ

రూపములు కలిసివుండుటకు యిదియే కారణము. ఏ జీవిలోనైనా యివే ప్రాథమికమైన బంధము అనునది వాస్తవము. అదేవిధముగా సూక్ష్మ శరీరములు లేదా నిర్ధిష్టమైన చైతన్యమును గుర్తించుటకు ఒక పదములేనిదే సాధ్యము కాదు. ఆ సంబంధిత అనుభవమును కోల్పోవు అవకాశము కలదు. ఆ అంశము తమ అవగాహనా పరిధిలో వున్నను దానిని గుర్తించరు. మరోవైపు ప్రాణాహుతి సహిత ధ్యాన సాధకుల నివేదికలను మనము పరిశీలించినప్పుడు ఒక చైతన్యస్థితికి సంబధించిన పదమును తెలుసుకొనిన వెంటనే దానిని గుర్తించుటలో ఏవిధమైన ఆటంకమునకు గురికారని మనము గమనించవచ్చును.

13. ఆ విధముగా చైతన్యస్థితులను ఆధ్యయనము చేయుటకు తగిన పదములయొక్క ప్రాముఖ్యతను మనము గ్రహించవచ్చును. ఇంపీరియన్స్ తయారుచేసిన "పరమపదసోపాన పటము (Game of Life)" చైతన్యము యొక్క స్థితులను తెలియజేయును. దీనివలన అనేకమంది సాధకులు చైతన్యము యొక్క స్థాయిలను నిమ్నస్థితులనుండి ఊర్ధ్వస్థితులవరకు మరియు వాటిపరిధులను చాలా లోతుగా అవగాహన చేసుకొనిరి. చైతన్యము యొక్క వివిధ స్థాయిలు మరియు స్థితులను గ్రహించుటకు తమకు సూక్ష్మ గ్రాహ్యత లేదని చాలామంది భావించెదరు. అనుభవములను

విశదీకరించుటకు మన ఆధునిక భాషలో భాగముకాని అనేక భావనలు, ఉద్దేశ్యములు అవసరమగును. ప్రస్తుతము ఆంగ్లభాషలో లేని పదములను పరిచయము చేయు అవసరము గలదని దీని అర్థము. ప్రతి శాస్త్రమునకు దాని పడికట్టు భాష అనగా దానికి మాత్రమే అర్థమయ్యే పదాలతో కూడిన భాష కలదు. ఆధ్యాత్మికతలో కూడా అటువంటిది కావలెను.

14. పదములకు శక్తి కలదని స్పష్టముగా అర్థము చేసుకొనుట చాలా అవసరము. పదములు లేనిచో చైతన్యస్థితులను గుర్తించలేము. పదములు అస్పష్టమైనచో మన అనుభవము కూడా అటులనే యుండును. మన అనుభూతులు, ఆలోచనలు మరియు చైతన్యస్థితులను తెలుసుకొనుటకు పదజాలము శక్తినిచ్చును. చైతన్యము యొక్క అంతర్గత స్థితుల దర్శనమునకు పదములు సహకరించును. చైతన్యముయొక్క అనుభూతులను వ్యక్తపరచుటకు సాధారణముగా సాధకులందరు బిడియము లేదా అనిశ్చితవైఖరి కలిగియుందురు. దానిని విశదీకరించుటకు ప్రయత్నించినప్పుడు అది నిజముగా జరిగినదా లేదా వారు కలగన్నారా అనునది వారు నిర్ధారించుకొనలేరు. అనుభవములు వాస్తవ ప్రపంచములోని భాగముగా వారు భావించరు. శ్రద్ధగల సాధకులు గురువుగారి మరియు శ్రీ రామచంద్ర చైతన్యముయొక్క పుస్తకములను

చదువుటవలన చైతన్యమును వ్యక్తపరచు భాషకు అలవాటుపడెదరు. ఈ సాధనలో క్రమపద్ధతిలో సాధన చేసిన సాధకులకు అజప, అనాహత, అక్షి, కస్పి, పిండదేశము, బ్రహ్మాండ చైతన్యము, ప్రపన్న స్థితి మొదలైన పదములను ఉపయోగించుట సులభమగును.

15. ఈపదములను ఉపయోగించినప్పుడు స్థితిని తెలుసుకొను అవకాశము కలుగును. అవి మన ప్రపంచమును విస్తరించు అవకాశమునిచ్చి, జీవియొక్క కొత్త విధివిధానాలను అందించి, మనము ఎన్నుకొనిన లక్ష్యమునకు అనుకూలముగా మన జీవన విధానమును మలచుకొను అవకాశమును కలిగించును. కానీ స్పష్టతనిచ్చు పదములు ఉన్నటులే మనలను అయోమయములో పడవేసేవికూడా వుండును. విస్తృతమైన పరిధులను ఆవరించిన అనుభవములను వ్యక్తపరచు పదములు ఉదాహరణకు, ఒకదాని ప్రక్కన ఒకటి ఉండే వివేక, వైరాగ్యములకు సంబంధించిన 1a, 1b గ్రంధులు, వాటి రెండింటిని తెలియజేయుటకు 1వ గ్రంధియని మనము సంభోధించిన, ప్రతిదానియొక్క విశేషమైన గుణములను తెలుసుకొనుటకు యిది ఉపయోగ పడదు. అటులనే ఏకముచేయు లేదా విభజించు పదములు కలవు. పిండదేశము మరియు బ్రహ్మాండాము అనునవి విభజించు పదములు. బ్రహ్మాండము

మరియు పరబ్రహ్మాండము అనునవి ఏకము చేయు పదములు. మన హిందూమత పుస్తకములలో కూడా ఈ పదములను ఉపయోగించిరి కానీ అక్కడ వారి అర్థము పూర్తి వేరుగా నుండును. సాధకులు మతసంబంధమైన పదములతో పొరబడరాదు. మన భారతదేశ యోగ విధానములో ఈ పదముల వాడకము మనకు కనబడదు.

16. సుదూరములో ఆధ్యాత్మిక సమూహములు వాటికే పరిమితమైన పదజాలములో బంధింపబడు పరిస్థితి పరిణమించు అవకాశములను మనము పరిగణించవలెను. మానవులను కలిపివుంచునది, విభజించునది కాదు, ఏమైనా వుంది అంటే అది ఆధ్యాత్మికతయే. మనము అందరితోనూ ఏకీభవించవలెనని దీని అర్థము కాదు. వివిధమైన పద్ధతులు వివిధమైన ఉద్దేశ్యములతో వున్నవి. అందువలన ఒకేవిధమైన పదజాలము ఉపయోగించుట కష్టము. అయినప్పటికీ అందరూ ఏకీభవించిన విషయములలో ఒకేవిధమైన పదజాలము వాడుకొను ఒప్పందము చేసుకొను అవకాశము కలదు. ఈ విధానమును శ్రద్ధగా సాధన చేయు సాధకులు వారి భావములను ఇంపీరియన్స్ తో పంచుకొని మరియు ఈ విషయములో పరిశీలన చేయు వారిని శ్రీరామచంద్రచైతన్య స్రవంతి నడిపించవలసినదిగా సూచిస్తున్నాను. ఈ విధమైన

ఆధ్యాత్మిక కార్యమును నిర్వహించు ధైర్యము మరియు విశ్వాసమును గురుదేవులు ప్రసాదించుగాక.

(పూజ్య శ్రీ కె.సి.నారాయణగారి బోధయంతి పరస్పరం Vol.10లోని 6వ వ్యాసము Exploring Consciousness కి తెలుగు అనువాదము శ్రీ వి. రామం గారు.)

**మన జీవితములో అన్నిటిని మన విధిగా భావించి ఆచరించినచో, అది ఆ మహాప్రభువునుండి లభించిన పవిత్రమైన ధర్మమగును.**

**మన పనులన్నియు గురుదేవులచే మనకు అప్పగించబడిన దైవవిధిలోని భాగముగా భావించి మనము గురుదేవులకు ఉత్తమంగా చేయగలిగినంత చేయు సేవాభావంతో ఆచరించవలెను. ఇది మనలను ఎల్లవేళలా దైవిక చింతనలో నుంచును. దీనిలో యిమిడియున్న సిద్ధాంతము స్థూలత్వమునుండి మొదలై మనందరము చేరవలసిన అంతిమ స్థితిలో ముగియును. ఆనందముగా నుండు స్వభావము దాని ప్రభావము నిమ్న గతులకు వ్యాపించి, వాటిని పరిశుద్ధపరచును. దీనిని దైవము తరువాత స్థితిగా తీసుకొనవచ్చును.**

**- పూజ్య బాబూజీ మహరాజ్**

# CRAVING OF THE SOUL

**- Pujya Sriramchandraji Maharaj**

(Message on the Eve of His 82nd birth day celebrations at Malaysia on 30- 04-1981)

Dear Brothers,

Man is generally charmed so much by the environment as he has made for himself unconsciously, that he seldom thinks of rising above it. But how this is to be made possible? When we ponder over it, we find that we have set up in us a community of thoughts, feeding it with impulses, nurtured in the nursery of the brain, views from all corners resound the same note in their ears giving additional strength, and intensifying the effect of the environment further. This helplessness of man may be treated as his defence. But I would say, when once we have realised that these are the spoiling agents, it means some diversion has come in. This may be taken as the first step towards vairagya or renunciation, and our thought is then set on something better and nobler. Our duty is to grasp it firmly and stick

to it at all cost. The renunciation develops automatically in our system.

The goal of life is easily reached if we are devoted to it, having idea of our Master all the way through. There are different ways of remembering Him constantly. By devotion to the Highest, we make a channel from us to Him that serves as a path to Him. When the way is cleaned of all dirt and refuse, there will be no difficulty to tread on it. The path is cleaner in proportion to our devotion. You receive a push from the heart, while meditating on Him, to impel you on the way. The dirt and refuse are our conflicting ideas. While meditating, if you secure even a temporary lull, that means you have gone a step further on the path. You will find the conflicting ideas disappearing, when you are on your way to the path. When you acquire a state of permanency in your meditation, touching the innermost plane, the idea of the Ultimate or God becomes quite near you.

While referring to this path to the Ultimate, saints have said 'beyond and beyond'. When we speak thus, it

sounds very well. But when we try to do it, things become a bit difficult, for due preparation is not there. 'I' consciousness remains far and near, and it disappears also, if we do our abhyas devotedly. There is a common error almost everywhere, that they think 'I' as an enemy. That is a negative attachment, which makes it hard and impossible. When we think of 'I', it becomes stronger by our own thought force, brought about by concentration. Try to forget the 'I', it will help a good deal. Once Divinity dawns, the negative attitude to life goes far away. The demolition of the past is a chapter in Natural Path.

When we think of the goal, its longing brings the distance in view, because we have become used to such sort of thinking. In the beginning we enter what is behind the matter, and we touch only the ground and not the Reality. The echo of voice diminishes when it travels a long distance, and then there is silence all around. I believe that this is a clue to remind us that we can get into the better state, if we enter into the life, from which silence starts. When we dive deep then we

bring pearls out of it. The wisdom of man is that he should make the unfavourable things favourable. In other words, we should try to succeed in converting the whole of the material force into spirituality: and it so happens in Natural Path system, if we get a competent Master. All the fibres of our being become spiritualised, and Reality begins to radiate. I am preparing such souls that they may have the full benefit of my services.

There is every sense in living - not only in living but achieving the highest. The craving of the soul can be satisfied best, while one is living and existing. Nobody knows the shore. The beauty of the training of my Master is that spiritual life runs parallel to the life in the world, with ever increasing efficiency. Once you have decided to attach yourself with a system, where regulation of mind is the responsibility of the Master, please give a fair trial, and have your own experience after sometime. There cannot be any breakdown in spirituality, if faith and desire for the Ultimate is there. Physical or mental troubles do not tell upon spirituality. My Master unequivocally declares:

'Spirituality is my responsibility, as practice is your responsibility'.

Religion is really the signpost on way to God realisation, but you will have to pave the right way for yourself. Problems are so many with all humanity; and as such as one remains attentive to a problem, it becomes a stumbling block for him. Disappointments make us cowards. If somehow we remove the prefix 'dis', 'appointment' remains. That means we have been appointed for something; and when appointment for certain job has been made, we can never think that we are unable to do it. That means a sort of a wave is working smoothly, and you are carrying on with it. In that case, there is no idea either of the past or of the future. Be like a tiger in the realm of God, and progress is assured.

The main purpose of our Mission is to install spirituality in place of the prevailing non-spirituality, through Natural path, pronouncing Master's message: 'Awake, O sleepers, It's the hour of the dawn'. The change, of course cannot come over-night. The aim of our

Mission, will, however, certainly be achieved, if its members work with love, patience and co-operation. I need such persons in our organization, who may shine out like the sun. People themselves will be attracted when they know that our method is correct. One lion is better than a hundred sheep; but we should try as human beings to do spiritual good to others. Earnest labour on Master's way shall never go in vain. Amen!

* * *

**We must cultivate the habit of forbearance and tolerance, putting up coolly with taunts and rebukes of others, feeling ourselves to be at fault. This is not too great a sacrifice for the attainment of the great Goal. If my views seem to be appealing to you please try to follow them. This will bring you greater peace. If you find yourself inefficient for it, then you should resort to prayer with a suppliant heart. Do this and see whether you are able to overcome anger or not.**

**- Pujya Babuji Maharaj**

# ON REPENTANCE AND PARDON

**- Sri K.C.Narayana**

Dear associates in the Natural Path,

Time to time, I have been trying to share the little facts, experiences and understanding that the benevolent Master has been conferring on me. I have had many occasions to talk about Prayer. Somehow the more I try to share this aspect of sadhana the more hollow I feel in having really communicated anything. The feelings are too close to chest that even intimate hugging does not appear to enable the other to understand the feelings. We are aware there are quite a few components imbedded in our Prayer and this time I would like to share the little I know about Repentance and Forgiveness or Pardon.

While offering prayer as advised before going to bed we are to ask for forgiveness. What should we actually ask God or Master to do? I am conscious that most of us are serious sadhakas and would consider my

talking on this subject is a bit arrogant. But I am sure all will agree that breaking promises to God is a very human thing to do. We promise God that we will not be hateful, or selfish, or engage in unhealthy activities, and then we do all that and we feel awful: not only because we know the act is wrong, but because we broke our promise to our Master who loves us. I have personally faced this problem several times and frankly had my own ingenious explanations to offer to myself for not keeping up the word. I may share that I find the solution to this problem of changing this pattern, is two fold.

Master in his 10th Commandment commends us to feel the presence of God and first repent. This act of firstly to repent needs greater understanding of the act of repentance. Repentance is not just throwing up our hands and saying I am sorry. Repentance involves truly admitting and understanding the nature of our mistakes, seeing the root causes of our wrongful activities and the consequences they have on other people and the world. It also involves trying the best we

can, to mend the damage that has been done, and then asking for forgiveness from Master/God and pardon from the people we have hurt.

Of these two seeking forgiveness from Master appears to be easy and we tend to avoid asking those who are hurt by us to forgive us for reasons ranging from arrogance to sheer simple Ego. I am trying to stress the point that repentance is work' and not words. The fact that we err often and do wrong things should be first admitted. Without admitting this fundamental aspect there can be no repentance. To seek forgiveness we also need to fully understand that God/Master is an embodiment of Kshama or forgiveness. Contrary to the common understanding, admitting of a fault or error or wrong done, is not a self indictment. It is an open admission of our falliability.

To the question why should God/Master forgive us the answer as already stated is his capacity to forgive us under all circumstances. Apart from that He knows our nature so thoroughly that he never tries to count our mistakes. This is another spiritual truth. God never

counts our errors and follies but it is our conscience that does the task. The inner conscience ever watches and is critical of our lapses. Surely this depends on our family traditions and our notions of what is good and bad. We many times cannot forgive ourselves. But Master does, because he knows how frail and fragile we are and he also has the love and concern for us to forgive and also help us to rectify. It is this capacity of Master to forgive that makes us revere Him.

The wrongs that we do to others are a result most of the time of a reaction to the perceived wrong they have done to us. The full understanding of the forgiving nature of Master implies that we also should forgive our friends, family and even our enemies who we feel harm us. Thus the following of this commandment enables us better to comply with the commandment 7 of the Master.

Prayer at bed time is one of the toughest to do not only for the above reasons but the environment of the prayer itself is such, that prayer is not what we are naturally inclined to do. Most of the people have bed

rooms which are supposed to be pleasant for activities which are least spiritual. The habit of either hearing a good music which satisfies the carnal plane or viewing some videos which gratify directly or indirectly the lower order mental activities is also prevalent in most of the homes. Any alteration in this is bound to result in some misunderstanding with the spouses. What if?‘ I can pray where ever I want to and it is the will that matters‘ is a naïve answer. The atmosphere and the thoughts prevailing in the atmosphere are the main factors that affect our action. In this context alone I said quite some time back that we should not meditate on the bed itself.

I am reminded of the importance of the thoughts in the atmosphere emphasized in an ancient story of our country. I do not remember the source from which I got this story. But briefly it is like this: There was an young farmer named Raju who worked hard on his land. One evening, as he rested under a banyan tree, the royal herald rode by announcing that the king had an unusual dream. Whoever could explain it to his

satisfaction would receive 100 gold coins. In his dream, the king saw a sneering jackal trying to jump on to his lap. While trying to ward it off, he woke up with an uneasy feeling.

